# టుడే వినోదం




## ముగ్గురు ఒకే ఫ్రేములో! కుమారులతో పవన్.. సోషల్ మీడియా బద్దలు

ఇటీవల పలు అధికారిక కార్యక్రమాలు, వరుస షూటింగ్‌లతో బిజీగా ఉన్న ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈరోజు శుక్రవారం ఉదయం తన కుమారులు అకీరా నందన్ , మార్క్ శంకర్ పవనోవిచ్ (లతో కలిసి ప్రతేక విమానం మంగళగిరిలోని తన నివాసానికి చేరుకున్నారు. ఇందుకు సంబంధించిన ఫొటో బయటకు రావడంతో ఫ్యాన్స్ వేల సంఖ్యలో సోషల్ మీడియాలో పెద్ద సునామీనే సృష్టిస్తున్నారు. వరుస ట్వీటులు, పోస్టులతో నేషనల్ వైడ్‌గా ట్రెండ్ చేస్తున్నారు. %పవన్, అకీరా, మార్క్ శంకర్ ఎప్పుడు బయటకు వచ్చినా సింగిల్‌గానే కనిపించడం, ఎప్పు చూసినా ఎవరో ఒకరు మాత్రమే మీడియా కంట పడడంతో ఫ్యాన్స్ ఎంతోకాలంగా వీరు ముగ్గురు కలిసి ఉన్న ఫొటో కోసం ఈగర్లీ వెయిట్ చేస్తున్నారు. ఇప్పుడు వారి ఆకలి తీర్చేలా ఇలాంటి ఫొటో అభిమానులకు చాలా అరుదుగా లభించడంతో వారి ఆనందానికి అవదుల్లేకుండా పోయాయి. దాంతో ఫ్యాన్స్ను ఆపే వారు లేకపోవడంతో సామాజిక మాధ్యమాల్లో ట్రెండింగ్ చేస్తూ తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు. మీరూ ఓ లుక్కేయండ

## కింగ్‌డమ్ నుంచి.. సత్యదేవ్ ఫస్ట్ లుక్ వచ్చేసింది




హీరో విజయ్ దేవరకొండ భాగ్యశ్రీ భోర్సే జంటగా జర్సీఫేమ్ గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం కింగ్‌డమ్ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను తెరకెక్కిస్తుంది. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదల చేసిన టీజర్, పాటలు మూవీపై మంచి బజ్‌ను క్రియేట్ చేశాయి. %అయితే ఇప్పటికే థియేటర్లో విడుదల కావాల్సిన ఈ చిత్రం ఇప్పటికే అనేక సార్లు వాయిదా పడుతూ వచ్చింది. సీజీ పనులు బ్యాలెన్స్ ఉండడం, కొన్ని సన్నివేశాలు రీ షూట్ చేస్తుండడం తదనంతర కారణాల వళ్ల అన్నింటిని పూర్తి చేసి ఈ సినిమాను చివరగా ఈ జూలైలో రిలీజ్ అవుతుందని అంతా అనుకుంటున్న సమయంలో అప్పుడు కూడా కాదు ఆగష్టులో విడుదల అవనునట్లు వార్తలు వస్తున్నాయి.

## ఆగస్టులో.. ప్రేక్షకుల ముందుకు లెస్బియన్ మూవీ




కోలీవుడ్‌లో మరో లెస్బియన్ మూవీ రూపొందింది. మరియా అనే పేరుతో తెరకెక్కిన ఈ చిత్రంలో పావల్ నవగీతన్ సాయి శ్రీ ప్రభ సింధు కుమరేశన్ , విఘ్నేష్ రవి తదితరులు నటించారు. ఈ సినిమా నిర్మించి దర్శకత్వం వహించిన హరి కె. సుదన్ (%ఝుతీఱ ఖ ాబఒష్ఠుఱ%) ఈ సినిమా గురించి వివరిస్తూ, 'ఒక స్త్రీకి సహజత్వానికి భిన్నంగా అసాధారణ అలోచనలు వస్తాయి. ఈ విషయాన్ని తన కుటుంబ సభ్యులతో పాటు చుట్టూ ఉన్నవారికి చెప్పినపుడు వారు ఎలా స్వీకరించారు.? తద్వారా ఆమె ఎదుర్కొన్న సమస్యలు ఏంటి? ఇలాంటి అంశాలతో ఈ మూవీని తెరకెక్కించాం. %నేను దర్శకత్వం వహించిన తొలి చిత్రం ఇది. హాలీవుడ్ దర్శకుడు స్టాన్లీ కుబ్రిక్ సినిమాల ప్రభావం నాపై చాలా ఎక్కువగా ఉంది. అదే నన్ను దర్శకత్వం వైపు ప్రోత్సహించేలా చేసింది. మలేసియా, లండన్, ఇటలీతో సహా కొన్ని దేశాల చిత్రోత్సవాల్లో ప్రదర్శించడం జరిగింది. ఇందులో ఉత్తమ దర్శకుడు, ఉత్తమ నటి, ఉత్తమ స్క్రీన్‌ప్లే విభాగాల్లో అవార్డులను గెలుచుకుంది. సినిమాలోని పలు సన్నివేశాలను సెన్సార్ బోర్డు తొలగించి, 'ఏ' సర్టిఫికెట్ మంజూరు చేసింది. ఆగస్టు నెలలో విడుదలకు ప్లాన్ చేస్తున్నాం' అన్నారు.

## తెలుగులోనూ.. 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ'




మలయాళ నటుడు, కేంద్ర మంత్రి సురేష్ గోపి( అనుపమా పరమేశ్వరన్ కీలక పాత్రల్లో కాస్మోస్ ఎంటర్టైన్మెంట్స్‌పై జె.ఫణీంద్ర కుమార్ నిర్మిస్తున్న చిత్రం 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ' (జె.ఎస్.కె). ప్రవీణ్ నారాయణ దర్శకత్వంలో కేరళలో జరిగిన యదార్థ సంఘటనల ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రంలో బైజు సందోష్, మాధవ్ సురేష్ గోపి, దివ్య పిళ్లయి ప్రధాన పాత్రల్లో నటించారు. ఇంటెన్స్ కోర్టు డ్రామాగా రూపొందుతున్న ఈ చిత్రంలో అనుపమ పరమేశ్వరన్ సినిమాలో జానకి పాత్రలో నటించింది. ( %జానకి తనకు జరిగిన అన్యాయాన్ని కోర్టులో ఎలా ఎదుర్కొందన్న అంశం ప్రధానాంశంగా పూర్తి ఇంటెన్స్ డ్రామాగా ఈ మూవీని రూపొందించారు. అయితే జూన్ 27న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉండగా పేరులో సీత దేవికి మరో పేరైన జానకి ఉండడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ సెన్సార్ బోర్డు సర్టిఫికెట్ నిరాకరించడంతో ఈ సినిమా రిలీజ్ వాయిదా పడడమే కాక చర్చనీయాంశంగా మారింది. దీంతో మేకర్స్ కేరళ హైకోర్టు ను ఆశ్రయించగా సినిమా చూసిన అనంతరం నిర్ణయిస్తామని వెల్లడించారు. %అయితే.. ఇప్పుడు ఈ సినిమాను తెలుగులోనూ విడుదల చేసేందుకు మేకర్స్ ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా ఈ మూవీ తెలుగు ట్రైలర్‌ను సైతం రిలీజ్ చేయగా తక్కువ సమయంలోనే మంచి స్పందనను రాబట్టుకుంది. పైగా సురేశ్ గోపికి రెండు తెలుగు రాష్ట్రాలలోనూ ఎప్పటి నుంచో ప్రత్యేక ఫ్యాన్ బేస్ ఉండడం, దానికి తోడు అనుపమ కూడా తోడవడంతో ఈ చిత్రం ఇక్కడా కూడా మంచి ప్రేక్షకకాదరణను పొందే అవకాశం ఉంది. అయితే కోర్టు తీర్పు తర్వాతే ఈ సినిమా రిలీజ్ ఎప్పుడనేది తేలనుంది.

## కన్నప్ప కోసం.. శారీరకంగా ఎంతో కష్టపడ్డా




శ్రీ విష్ణు ఓం భీం భుష్ సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చి తెలుగు ప్రేక్షకులను అలరించింది తమిళ ముద్దుగమ్మ ప్రీతి ముకుందన్ ఆపై కెవిన్‌తో స్టార్ చిత్రంతో నటి గాను గుర్తింపు తెచ్చుకున్న ఈ అమ్మడు ఇటీవల కన్నప్ప సినిమాతో దేశవ్యాప్తంగా వార్తల్లో నిలిచింది. ఆ సినిమాలో ఫుల్ లెంగ్త్ క్యారెక్టర్‌లో చివరకి వరకు కనిపించిన ఈ భామ నటనతో మెస్మరైజ్ చేసింది. ముఖ్యంగా మూవీలోని పాటలు అందులోని డ్రెస్సింగ్‌తో టాక్ ఆఫ్ ది టౌన్ అయింది. చాలాకాలం సోషల్ మీడియాను షేక్ చేసింది కూడా. %ఇదిలాఉంటే.. సినిమా టీజర్ రిలీజ్ సమయంలో ఏడాది క్రితం కనిపించిన ఈ చెన్నై చిన్నది ఆపై మళ్లీ ఇంతవరకు కనిపించిన దాఖలాలు లేవు. దేశమంతా నిర్వహించిన సినిమా ఈవెంట్లలో ప్రధానంగా హైదరాబాద్ ప్రీ రిలీజ్‌లోనూ హీరో, పలువురు నటులు సందడి చేసినప్పటికీ హీరోయిన్ దర్శణం ఇవ్వలేదు. దాంతో మేకర్స్‌తో ఏదో ఇష్యూలు వచ్చాయని న్యూస్ వైరల్ అయింది. ఈ నేపథ్యంలోనే సినిమా విడుదల కావడం మంచి విజయం సాధించడం చకచకా జరిగిపోయాయి.

## టూ పీస్‌లో.. అఖండ బ్యూటీ అరాచకం

బాలయ్య బ్యూటీ ప్రగ్య జైస్వాల్ అందాల ప్రదర్శణతో రెచ్చి పోయింది. నిన్న మొన్నటి వరకు విదేశాల్లో విహరిస్తూ బికినీల్లో కనిపించి ఓ మోస్తరుగా రచ్చ చేసిన ఈ అమ్మడు తాజాగా టూ పీస్‌లో కనిపించి అందరికీ షాక్ ఇచ్చింది. %ఇదేంటి అమ్మడు సడన్‌గా ఇంతలా హీటు పెచ్చిందంటూ ఆ ఫొటో చూసిన వాళ్లు నోరెళ్ల బెడుతున్నారు. అమ్మడి అందాల ఆరబోతను చూసి అమె అభిమానులు, బాలయ్య ఫ్యాన్స్ ఖంగు తిన్నారు. %ఇప్పపటివరకు చేసిన అన్ని సినిమాల్లో చీరకట్టులో ఇంటి పక్క అమ్మాయి అన్న తరహాలో కనిపించిన ఈ భామ.. ఉ న్నఫలంగా చూసుకున్న వాళ్లకు చూసుకున్నంత అన్న చందాన గ్లామర్ ప్రదర్శణనకు కొత్త భాష్యం చెబుతుండడంతో సినీ లవర్స్ ముఖ్యంగా కుర్రకారు తెగ ఎంజాయ్ చేస్తున్నారు.






